విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 23 జులై 2024 | 8 పేజీలు

ప్రకృతి వ్యవసాయంపై కదిలిన జిల్లా యంత్రాంగం

8లో

రాష్టానికి ప్రత్యేక తరగతి హోదా ఇవ్వాలి

సంకీర్ణ ధర్మానికి భిన్నంగా పాలన సాగిస్తున్న మోడీ

చంద్రబాబు అఖిలపక్షాన్ని మోడీ దగ్గరికి తీసుకెళ్లాలి - సమస్త శ్రమజీవులు అందరూ మనవాళ్లే

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు

వార్త మెయిన్‌లో

భారత న్యాయవ్యవస్థలో విశిష్టమైన వ్యక్తి

జస్టిస్ వైవీ చంద్రచూడ్

- యస్వీయూ వి.సి., రిజిస్ట్రార్

విశాలాంధ్ర-తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం ఐదు సంవత్సరాల లా విభాగం ఆధ్వ ర్యంలో జస్టిస్ వైవీ చంద్రచూడ్ స్మారక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా యస్వీ యూ ఉపకులపతి ఆచార్య అప్పారావు , విశిష్ట అతిథిగా యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు హాజరై మాజీ ప్రధాన న్యాయమూర్తి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు.మన భారత న్యాయవ్యవస్థలో 16వ ప్రధాన న్యాయమూర్తి గా పనిచేసిన

2

జస్టిస్ వైవీ చంద్రచూడ్

(మొదటి పేజీ తరువాయి) జస్టిస్ వైవీ చంద్రచూడ్ విశిష్టమైన వ్యక్తి అని వెంకటేశ్వర యూనివర్సిటీ ఇన్ ఛార్జి వీసీ ప్రొఫెసర్ అప్పారావు అభిప్రాయపడ్డారు. జస్టిస్ వైవీ చంద్రచూడ్ గొప్ప న్యాయ నిపుణులని కొనియాడారు. జస్టిస్ చంద్ర చూడ్ కృషి ఈ తరం న్యాయ వాదులు, న్యాయమూర్తులు, న్యాయ విద్యార్థు లకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం కొనసాగి జస్టిస్ వైవీ చంద్రచూడ్ రికార్డు సృష్టించారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వైవీ చంద్ర చూడ్ ఇచ్చిన తీర్పులు న్యాయవ్యవస్థ గౌరవాన్ని ఉన్నతీకరించాయని చెప్పారు. అనేక సామాజిక సమస్యలకు న్యాయవ్యవస్థ ద్వారా పరిష్కారాలను సూచించారని తెలిపారు. అణగారిన వర్గాల సంక్షేమానికి జస్టిస్ వైవీ చంద్రచూడ్ తీర్పులు దోహదం చేశాయన్నారు. అపార న్యాయ పరిజ్ఞానంతో పాటు తన తీర్పులకు కరుణ, నైతికతను జోడించిన గొప్ప న్యాయనిపుణుడు జస్టిస్ వైవీ చంద్రచూడ్ అని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ మనదేశ న్యాయవ్యవస్థపై జస్టిస్ వైవీ చంద్రచూడ్ ఇచ్చిన తీర్పులు గాఢమైన ప్రభావాన్ని చూపుతున్నాయని తెలిపారు. న్యాయ రంగంలో జస్టిస్ వైవీ చంద్రచూడ్ స్థాపించిన విలువలను కొనసాగించడమే ఈ తరం న్యాయ నిపుణుల కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం, ఐదు సంవత్సరాల లా కోర్సు హానరరీ డీన్ ఆచార్య వీఆర్సీ కృష్ణయ్య, యూనివర్సిటీ పరిధిలోని లా కాలేజీల అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు ,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రస్తుత భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారైన జస్టిస్ డి వై చంద్రచూడ్ ఆన్లైన్లో వీక్షించడం ప్రత్యేకత.

అభివృద్ధికి కేరాఫ్ చెవిరెడ్డి

ప్రజల పక్షాన నిలబడి కేసులు పెట్టుకున్న ఘనత మా చెవిరెడ్డిది

రాష్ట్రంలో ప్రముఖ స్విమ్స్ హాస్పిటల్ వైద్య పరీక్షలనే తప్పుపడతారా

వైఎస్సార్ సీపీ నాయకులు చెంచు మోహన్ యాదవ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : కూటమి పాలనతో చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నాని చేస్తున్న అభివృద్ధిని మెచ్చుకోవడంలో తప్పు లేదని..కానీ తమ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గత వైసీపీ పాలనలో చంద్రగిరి నియోజకవర్గాన్ని దాదాపు 972కోట్ల రూపాయలతో ఆరువేలకు పైగా అభివృద్ధి పనులను చేయించారని వైసీపీ పేరూరు డివిజన్ అధ్యక్షులు చెంచు మోహన్ యాదవ్ కొనియాడారు.తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం మీడియా ముందు వరాల రెడ్డి ,మణియాదవ్ , గంగిరెడ్డి,కార్తీక్,కుమార్ తదితరులతో కలిసి మోహన్ మాట్లాడుతూ.. నిజమైన ప్రజా నేతగా చెప్పుకోవాలంటే గ్రామ ప్రజల కోసం పోరాడినప్పుడు తమ చెవిరెడ్డి పైన 88 కేసులను పెట్టారన్నారు.అలాగే ఆయన ఏడు నెలలు జైలు జీవితం కూడా గడపారని గతాన్ని గుర్తు చేశారు.ఇలాంటి ప్రజా నేత కేసులకు భయపడరన్నారు.అలాగే చెవిరెడ్డి కుటుంబంలోనే బెదిరింపులకు భయపడరని మీడియా ముందు తెలియజేశారు. చెవిరెడ్డి తనయుడు మోహిత్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసుకు ముందస్తు బెయిల్ కు పోవడం లో తప్పులేదన్నారు. ఈ కేసు కు సంబంధించి సీసీ పుటేజీలు,స్విమ్స్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు ఇవి అన్ని ఎమ్మెల్యే నానికి వ్యతిరేకంగా ఉన్నాయని దీనిని బట్టి ఈ కేసులో నిజాలు ఏంటో అందరికీ అర్థమవుతాయన్నారు.కేవలం రాజకీయ కక్షతోనే తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నేతలు తమ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి పై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.వీటన్నింటికీ కాలమే గుణపాఠం చెబుతుందన్నారు.

చంద్రగిరి శ్రేయస్సు కోరి మానేతను సంధికైనా ఒపిస్తాం

- చంద్రగిరి టీడీపీ నేతలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పదేపదే రెచ్చగొట్టే ప్రెస్ మీట్ లతో ..ప్రెస్ నోట్లతో.. మా ఎమ్మెల్యే నానిని చంద్రగిరి అభివృద్ధిని చేసుకోనికుండా చేయడం కన్నా.. తాజా,మాజీ ఎమ్మెల్యేల మధ్య సంధి కుదిర్చి ఆదర్శవంతమైన చంద్రగిరి నియోజకవర్గంగా మార్చడానికి తాము సైతం సిద్ధ పడుతున్నట్లు తిరుపతి రూరల్ తెలుగుదేశం అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి తెలిపారు.సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా ముందు మాట్లాడు తూ.. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి టీడీపీ కార్యకర్తల పై కేసులు పెట్టలేదని చెప్పడం అవివేకమన్నారు.తాము నేటికి వైసీపీ పాలనలో పెట్టిన కేసుల కోసం కోర్టు చుట్టూ తిరుగుతున్నామన్నారు.ఓడినప్పుడే హుందాగా వ్యవహరించాలని కోరారు.మా ఎమ్మెల్యే నాని వచ్చిన నెలకే టౌన్ బస్సు సర్వీసులు, హాస్పిటల్లో పోస్టుమార్టం సదుపాయం,ఆర్సీ పురం రోడ్డు పల్లెలకు రోడ్లను నిర్మించడం..లాంటివి చేస్తున్నారన్నారు.తమ ఎమ్మెల్యే నాని సతీమణి సుధారెడ్డి ఇంతటితో ప్రెస్ మీట్ లకు సమాప్తం చెబుతామని మీడియా సమక్షంలో చెప్పారన్నారు.కానీ మళ్ళీ పదేపదే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇలా స్విమ్స్ హాస్పిటల్ లోని మా నాని ఎక్స్ రే తదితర రిజల్ట్ ను ను మీడియా ద్వారా పంపడంలో ఆంతర్యం ఏమిటన్నారు.ఇక పై అన్నిటికి స్వస్తి చెప్పి చంద్రగిరి అభివృద్ధే ధ్యేయంగా తాము తమ ఎమ్మెల్యే నానితో కలిసి ముందుకు నడుస్తామని పిలుపునిచ్చారు.

కార్మికులపై రాజకీయ ఒత్తిడిని ఆపాలి

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి అర్బన్ రూరల్ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో వంట చేసే కార్మికుల ముఖ్య నాయకులు సమావేశం యూనియన్ అధ్యక్షురాలు జమున అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేయు మధ్యాహ్నం భోజనం పథకం సుమారు ఇరవై సంవత్సరాలుగా మహిళా కార్మికులు పనిచేయు చున్నారు వారికి సరైన జీతాలు లేకపో యినా వంట చేసి పిల్లలకు పెడుతున్నారు. ప్రభుత్వాలు మారు తున్న ప్రతి సారి కార్మికులను మార్చాలి అనుకోవడం స్థానిక చోట మోట నాయకులు రోజురోజుకు కొన్ని సెంటర్లలో కార్మికులను మార్చాలి అనుకోవడం తప్పని అన్నారు. కార్మికు ల పై రాజకీయ ఒత్తిళ్ళు నుంచి కాపాడాలని కోరుతూ ఏఐటీ యూసీ ఆధ్వర్యాం లో రాష్ట్ర వ్యాపిత ఉద్యమం చేపడతామని అన్నారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రభుత్వ పాఠశాలలో వంట చేసే కార్మికులను మార్చాలని కొంతమంది కొన్ని ప్రాం తాల్లో ఒత్తిడి తీసుకొని రావడానికి ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నాము. గత ప్రభుత్వం ఉద్యోగ కార్మికులకు అన్యా యం చేసినందువలన ఈరోజు అందరూ కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈరోజు ఉద్యోగ కార్మికులు ప్రజలందరూ పెద్ద ఎత్తున తెలుగుదేశం ప్రభుత్వా నికి మద్దతు ఇవ్వడం వలన అధికారం చేపట్టడం జరిగింది. అధికారం చేపట్టిన వెంటనే కొంతమంది చోటా నాయకులు స్థానికంగా ఉన్న రాజకీయ కక్ష సాధింపు తో కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్న భోజన కార్మికుల పైన స్కూలమ్మలని తొలగించాలని పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ పెద్దలు స్థానిక ఎమ్మెల్యేలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న స్థానిక నాయకులను కార్మికుల జోలికి వెళ్లకుండా చూడాలి అని కోరారు ఈరోజు జిల్లాలో ఉన్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేయ ఆయామ్మలు లను ఉద్యోగ భద్రత కల్పించి వారిని ఆదుకునే విధంగా స్థానిక అధికారులకు సూచనలు ఇవ్వాలని కోరారు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కార్మిక వర్గాల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి మహిళా కార్మిక వర్గాన్ని ఆదుకో వాలని కోరుతు న్నా ము.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ,ఆ.ప్ర. మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకులు జమున వేణి గిరి వనిత సూర్య ప్రభ స్వర్ణ స్వప్న ఆదిలక్ష్మి కుప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి జడ్పీ హైస్కూల్లో నూతన స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభం

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్ : జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రతి పాఠశాల నందు స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభించాలని కోరగా పుత్తూరు నందు గొల్లపల్లి జడ్పీ హైస్కూల్ 3 స్కౌట్ యూనిట్లు రెండు గైడ్ యూనిట్లు ప్రవేశ శిక్షణ ముగించుకొని సోమవారము ఉదయం 10 గంటలకు 22-07-2024 ప్రథమ సోపాన్ని ప్రారంభించిన.గొల్లపల్లి జెడ్పి హై స్కూల్ స్కౌట్ మాస్టర్ ఏ గోపికృష్ణ, ఏ నరసింహులు, వి చంద్రశేఖర్, గైడ్ కెప్టెన్ కే హేమావతి ,ఎం రాధిక శిక్షణ తరగతులను నిర్వహించి. సమావేశంలో పాఠశాలప్రధానో పాధ్యాయులు రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ ఆధ్యాత్మిక విలువలను సమాజ సేవలను ఇతరుల పట్ల దయాగుణాన్ని అన్నిట్లోనూ స్కౌట్ అండ్ గైడ్స్ చాలా సహకరిస్తూ విద్యార్థులకుఉపయోగించు కోవాలని విద్యార్థుల ను ఉద్దేశించి ఆయన తెలిపారు , జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్కౌట్స్ అండ్ గైడ్స్లో చిన్నతనం నుండి మంచి విషయాలను శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందడా నికి సమాజ సేవలో భాగం పంచుకోవడానికి ఇతరుల పట్ల సేవా కార్యక్ర మాన్ని నిర్వహించడానికి చాలా ఉపయోగపడు తుందని ఆయన తెలిపారు.ఆ తర్వాత విద్యార్థులు తమ వంతుగా స్కూల్ ఆవరణలో మొక్కలను నాటి క్లీన్ అండ్ గ్రీన్ ని పరిస రాల పరిశుభ్రతన తో సేవలను ప్రారంభి ంచారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ది కోఆపరేటివ్ సూపర్ బజార్ నందు ఎటువంటి కమిషన్లు తీసుకోలేదు

టిడిపి నాయకులు ఆరోపణలపై పలమనేరు డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యుల ఇంచార్జ్ నాగేంద్ర స్పష్టం...

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణంలోని బాలాజీ కోఆపరే టివ్ సూపర్ బజార్ నందు ఎటువంటి కమిషన్లు తీసుకోలేదని టిడిపి నాయకులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని పలమ నేరు డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యుల ఇంచార్జ్ నాగేంద్ర స్పష్టం చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశాన్ని సోమవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిల్ టు బిల్ నగదు అకౌంట్ కి మళ్లింపు జరుగు తుందని బో సన్న పై ఎన్నికలకు మాకు సంబంధం లేదనీ డిస్ట్రిబుటర్స్ తెలిపారు. రిలయన్స్ మార్ట్ కన్నా ఎక్కువ మోతాదులో సూపర్ బజార్కు నిత్యవసర వస్తువులు అందజేస్తున్నామన్నారు కోఆపరేటివ్ సూపర్ బజార్ కు 24 మంది పలమనేరు డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ తరపున నిత్యవసర వస్తువులను పలు ఏజెన్సీల ద్వారా అందజేస్తున్నా మని డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ ఇంచార్జ్ నాగేంద్ర తెలిపారు. డిస్ట్రిబ్యూటర్స్ సభ్యులు మాట్లాడుతూ... సూపర్ బజ ార్ తమ ఏజెన్సీల ద్వారా నిత్యావసర సరుకులను అందజేస్తున్నామని అయితే బిల్లు అందజేసిన వెంటనే నగదును మాకు సంబంధించిన బ్యాంకు అకౌంట్ కు చెల్లించడం జరుగుతుందన్నారు. అతి తక్కువ లాభంతో నిత్యవసర వస్తువులను ది కోఆపరేటివ్ సూపర్ బజార్ కు తాము అందజేస్తున్నమన్నారు. తమ వద్ద ఎలాంటి కమిషన్ ను ది కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షు లు ఆర్ .వి. సుభాష్ చంద్రబోస్ ఆశించలేదని ఇది కేవలం ఆరోపణలే మాత్రమే నని వీటిని తాము ఖండిస్తున్నామని తెలిపారు. అలాగే పట్టణం లోని రిలయన్స్ .మోర్ లాంటి వాటితోపాటు సూపర్బజార్కు నిత్యాసర వస్తువులను సరఫరా చేస్తున్నామ న్నారు.. అయితే రిలయన్స్ కంటే అత్యధిక మోతాదులో నిత్యవసర వస్తువులను కొనుగోలు చేస్తున్నది ది కోఆపరేటివ్ సూపర్ బజార్ మాత్రమేనన్నారు. కాగా బిల్లు లేకుండా సూపర్ బజార్లో నిత్యవసర సరుకులను తమ వద్ద కొను గోలు చేయరన్నారు .పార్టీలకు అతీతంగా తాము వ్యాపారాలు చేపడుతున్నామని వారు తెలిపారు..

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించు

- ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోకు చెవిరెడ్డి అన్నా : తిరుమల రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధిని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అడ్డుకోకుండా అభివృద్ధికి సహకరించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డివిజ్ఞప్తిచేశారు. సోమవారం మండలంలోని మీడి యా కేంద్రంలోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయ న మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని పైన పోలింగ్ మరు సటి రోజు చేసిన హత్యా ప్రయత్నం కేసులో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతున్న సమయంలో గత మూడు రోజు లుగా తన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అరెస్టు కాను న్నాడని తెలుసుకొని చెవిరెడ్డిభాస్కర్రెడ్డి ప్రజల దృష్టి మరల్చ డానికి వరుస మీడియా సమావేశాలు పెడుతున్నార న్నారు. గత పది సంవత్సరాలుగా చంద్రగిరి అభివృద్ధిని గాలికి వదిలి సొంత ఎదుగుదలకు చెవిరెడ్డి పూనుకున్న విషయం నియోజ కవర్గంలో అందరికీ తెలిసిందే అన్నారు.వైసిపిలో ఇంక ఎవరూ సమర్ధవంతమైన నాయకులు లేనట్టు మీ కుటుంబ సభ్యులే నాలుగు పదవులతో సొంత ఆస్తులు పెంచుకున్నారు తప్ప నియోజకవర్గానికిఅభివృద్ధిచేసిందిఏదిలేదనిదుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, కొట్టె నరసింహా రెడ్డి,కోరా హరిప్రసాద్ కొల్లంగుంట మునిరామిరెడ్డి, లెక్కల సురేంద్ర నాయుడు,కమలాకర్ రెడ్డి, వేదాంత రెడ్డి, చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూ పూర్వ విద్యార్థులైన వర్సిటీ పాలకులకు సన్మానం

విశాలాంధ్ర-తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చదువుకుని ఇటీవల వివిధ విశ్వవిద్యాలయాల్లో పాలకులుగా నియమితులైన ఆచార్యులను యస్వీయూ లైబ్రేరియన్ ఆచార్య కె. సురేంద్ర బాబు ఈరోజు లైబ్రరీ సెమినార్ హాల్లో ఘనంగా సన్మానించారు. ఈ రోజు సన్మాన స్వీకర్తలు, ఎస్వీయూ పూర్వ విద్యార్థులు అయిన యస్వీయూ ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య అప్పారావు, విక్రమ సింహపురి ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య విజయ భాస్కర్ రావు, ద్రావిడ విశ్వవిద్యాలయ ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య దొరస్వామి, యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు యస్వీయూలోని లైబ్రరీతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ గొప్ప గ్రంథాలయం తమను బోధన, పరిశోధనల్లో మెరుగు పరిచిందని, ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేందుకు దోహదపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ సిబ్బంది , పరిశోధకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో

కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర - కుప్పం: ఎస్ వి విశ్వావిద్యాలయం డిగ్రీ రెండవ సంవత్సరం మూడవ సెమిస్టర్ ఫలితాల్లో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం సృష్టించారని కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజ్ తెలిపారు. బీకాం (సి ఎ) నందు జే సుహర్షిత 9.54 పాయింట్స్, అర్షియ బి ఎస్ సి (ఎంపి.సి.ఎస్) 9.37 పాయింట్స్, భవాని 9.49 పాయింట్స్ ,అర్చన 9.15. పాయింట్స్, భువనేశ్వరి 9.44 పాయింట్స్ , బి ఎస్సీ (బి జడ్ సి)లో గుణవతి 8.77 పాయింట్స్, ప్రవల్లిక 8.89 పాయింట్స్, నిత్యలక్ష్మి 8 .57 పాయింట్స్, బిబి ఏ నందు గంగోత్రి 8.70 పాయింట్స్, కిరణశ్రీ 8.17 పాయింట్స్ మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించారని తెలిపారు. అడ్వాన్స్డ్ అకౌంటింగ్ నందు ముగ్గురు విద్యార్థులు 10కి 10 పాయింట్స్, ఫిజిక్స్ లో ఇద్దరు 10కి 10 మార్కులు,మ్యాథ్స్ లో ముగ్గురు 10 కి 10, సాధించారన్నారు అని అన్నారు . అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కె.ఈ.సి చేర్మెన్ బి. సి నాగరాజు., కె.ఈ.సి వైస్ చైర్మన్ సునీల్ రాజ్, కె.ఈ.సి సిఈఓ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డి సుధారాణి, అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హఫీజ్ మృతికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరు మున్సిపాలిటీ 11 వ వార్డుకి సంబంధించిన వైఎస్ఆర్సిపి కార్యకర్త హఫీజ్ మృతికి మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ సోమవారం నివాళులర్పించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆయన వెంట వైసిపి నాయకులు కమాల్ భాషా, నరేష్ కుమార్, ఎర్రబెల్లి శ్రీనివాసులు,మున్సిపల్ కౌన్సిలర్లు కోదండరామయ్య, హైదర్ , మరియు వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయినాధునికి పట్టువస్త్రాలు సమర్పించిన మాజీ ఎంపీపీ

విశాలాంధ్ర - రామచంద్రపురం: మండలంలోని అనుపల్లి పంచాయతీ, బొప్పరాజు పల్లి గ్రామంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకల్లో మాజీ సర్పంచ్ స్వర్గీయ యారం సుబ్రహ్మణ్యం సతీమణి మాజీ ఎంపీపీ, టిడిపి నాయకురాలు డి. బిందు మాధవి కుటుంబ సభ్యులు సాయినాధునికి ఉభయ దాతగా వ్యవహరించి పట్టు వస్త్రాలను సమర్పించారు. మంగళ వాయిద్యాలు, కోలాటాలు, భక్త భజనలు, సాయి నామ స్మరణలో నడుమ పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు, గ్రామ ప్రజలు ఉభయ దాతలకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సాయినాధుని మందిరంలో స్వామివారికి వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఉభయ దాతలను దుశ్శాలువాతో సన్మానించి సత్కరించారు. రాత్రి 8 గంటలకు స్వర్గీయ యారం సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, శ్రీ వెంకటేశ్వర నాట్య కళా మండలి వారిచే “” కీచక వధ”” అనే పౌరాణిక నాటకాని ప్రదర్శింప చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సాయినాధుని దర్శించుకున్నారు. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

రాళ్లకుప్పం గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణలు

12 మందిపై కేసు నమోదు చేసిన శ్రీసిటీ పోలీసులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం రాళ్లకుప్పం గ్రామంలో సోమవారం ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీనిపై విచారించిన పోలీసులు ఇరు వర్గాలు చెందిన 12 మందిపై కేసు నమోదు చేశారు. ఇరువర్గాల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో రెండు నెలల క్రితం జరిగిన పోలేరమ్మ జాతరలో అమ్మవారి ఊరేగింపు సందర్భంగా చిన్నపాటి వివాదం మొదలైంది. రమేష్ గ్రామ శివారులో ఇటీవల నూతనంగా ఇల్లు నిర్మించుకున్నారు. ఈ నేపథ్యంలో అమ్మవారి ఊరేగింపు సందర్భంగా అమ్మవారిని తన ఇంటి వరకు తీసుకురావాలని నిర్వాహకులను రమేష్ కోరారు. అయితే రమేష్ ఇల్లు గ్రామ ఎల్లకు అవతల ఉండడంతో కుదరదని జాతర నిర్వాహకులు స్పష్టం చేశారు. దీంతో వివాదం చిలికి చిలికి గాలి వానలా మారింది. అప్పట్లో పెద్దలు జోక్యం చేసుకోవడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది. అయితే వివాదం మాత్రం పూర్తిగా సమసి పోక వివాదాలకు ఆజ్యం పోస్తూ తరచు గ్రామంలో గొడవలు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో తాజాగా ఆదివారం సాయంత్రం రమేష్,దామోదరం వర్గాలు ఘర్షణలకు దిగాయి. విషయం తెలుసుకున్న శ్రీసిటీ పోలీసులు గ్రామానికి చేరుకుని రెండు వర్గాలను శాంతింప చేశారు. అయితే మళ్లీ సోమవారం ఉదయం గ్రామంలో ఇరువర్గాల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఇరు వర్గాలు బాహాబాహుకి దిగడంతో గ్రామంలో భయానక వాతావరణం నెలకొంది. ఇరు వర్గాలు కత్తులు,కర్రలతో స్వైర విహారం చేయడంతో ఏం జరుగుతుందో తెలియక మహిళలు పిల్లలు భయంతో నిలువెల్లా వణికిపోయారు. సమాచారం అందుకున్న శ్రీసిటీ సీఐ భాస్కర్,ఎస్సై శ్రీకాంత్ సిబ్బందితో గ్రామానికి చేరుకుని ఘర్షణలను అదుపులోకి తీసుకువచ్చారు. ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్కు తరలించి విచారణ చేశారు. అయితే ఇరు వర్గాలలో ఒక వర్గానికి చెందిన శేఖర్,వెంకటమ్మ , పూర్ణి, నరసమ్మ,దీప మరో వర్గానికి చెందిన రమేష్, చంద్రబాబు నాయుడు పరస్పరం శ్రీసిటీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో ఫిర్యాదు మేరకు ఘర్షణలకు కారణమైన 12 మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఈ సందర్భంగా శ్రీసిటీ ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు. కాగా గ్రామంలో చెలరేగిన ఘర్షణల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. గ్రామంలో పోలీస్ టికెట్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు. అయితే ఈ ఘర్షణలలో రాజకీయ రంగు,ఆధిపత్య పోరు పులుముకొంటున్నట్టు ఆరోపణ వినిపిస్తున్నాయి. దీనిపై శ్రీసిటీ పోలీసులు లోతైన విచారణ జరిపి నిజా నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది.

జగన్ పాలనలో రద్దయిన

పథకాలను పునరుద్ధరించాలి : మాల మహానాడు

విశాలాంధ్ర-చిత్తూరు : గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీలకు రద్దు పరచిన 27 పథకాలను ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పునరుద్ధరించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శనం కోరారు సోమవారం తిరుపతి యూత్ హాస్టల్ నందు మాల మహానాడు రాయలసీమ ప్రాంతీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో పలు తీర్మానాలను ప్రవేశ పెట్టినట్లు వారు తెలిపారు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ విషయంగా అత్యున్నత న్యాయస్థానం ఐదు మంది న్యాయమూర్తుల ధర్మాసనం చే రాజ్యాంగపరంగా రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అధికారం లేదని తీర్పునిచ్చారన్నారు అయినా కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ వర్గీకరణ చేస్తామని హామీల మీద హామీలు ఇస్తున్నారు అన్నారు. ఇక రాష్ట్రంలో ఒక అడుగు ముందుకేసి చంద్రబాబు జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తామని చెప్పడం బాధాకరమన్నారు. వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం కాబట్టి దానిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ఆయన అన్నారు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు విషయంలో పార్టీ వన్ సిఆర్పిసి అమలు పరచడం మూలాన నిందితులు స్టేషన్ బెయిల్ పొంది మరిన్ని నేరాలకు వారిని పూడికొలుపుతుందన్నారు ఎస్సీ ఎస్టీల కేసుల్లో 41 సి ఆర్ పి సి ని అమలు పరచరాదన్నారు ఈ విషయమై సుప్రీంకోర్టు గైడెన్స్ ఇచ్చిన మన రాష్ట్రం అమలు చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే అమలను ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు జగన్ ప్రభుత్వం పదివేల ఎకరాల దళితుల సాగుభూముల్ని జగనన్న ఇండ్లకు లాక్కున్నారని దానికి ప్రతిగా వారికి భూములను చూపాలన్నారు. సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి దానికి కారకులైన వారిని చట్ట పరంగా శిక్షించాలన్నారు దళిత వర్గాలపై జరిగిన ఘమన కాండ పైన దళితులపై మోపిన అక్రమ కేసులపైన జ్యుడీషియల్ ఎంక్వైరీ జరిపించాలని నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు బీసీలకు 50 ఏళ్ల వారికి పింఛన్ మంజూరుకు హామీ ఇచ్చారని సదరు విధానం దళిత వర్గాలకు అమలు చేయాలని ఆయన కోరారు ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్ అమలు చేయాలన్నారు వెట్టి చాకిరీల మినిమం వేజెస్ లేకుండా పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పనికి తగిన వేతనం ఇస్తూ ఉద్యోగం క్రమబద్ధీకరణ చేయాలన్నారు రాష్ట్రంలోనూ జిల్లాలోనూ మండలాల్లోనూ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని జస్టిస్ పున్నయ్య గారి సూచనలను తీర్మానాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమల సుదర్శనం కోరారు అనంతరం చౌడేపల్లి కి చెందిన మండల మాల మహానాడు కోఆర్డినేటర్ కూరపర్తి ఈశ్వరుని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఇంకా మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య నాయకులు మల్లెల మోహన్ గుండా మనోహర్ యమల చంద్రన్న హాస్పిటల్ శీనా శేఖర్ రమేష్ సురేష్ రెడ్డి ఎస్ సురేష్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి గెలుపుని చూసి ఓర్వలేక

జగన్ శవ రాజకీయాలు

రాష్ట్ర బీసీ నాయకులు కన్నావరం హరిబాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎన్డీఏ కూటమి గెలుపుని చూసి ఓర్వలేక మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి శవ రాజకీయాలు మొదలుపెట్టారని రాష్ట్ర బీసీ నాయకులు కన్నావరం హరిబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఈరోజుటికి 40 రోజులు అయిందని, 40 రోజులకే నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రక్క రాష్ట్రాలతో పాటు అభివృద్ధితో పరుగులు పెట్టిస్తుంటే ఈ పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి చూసి ఓర్వలేక రాష్ట్రంలో అలజడి సృష్టించి అటు రాష్ట్రానికి, ఎన్డిఏ కూటమికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి చెడ్డపేరు తేవాలని ఒక పెద్ద దురుద్దేశంతో ప్రయత్నం చేస్తున్నారని గాండ్ల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు పత్రికా ముఖంగా తెలిపారు. ఈ జగన్మోహన్ రెడ్డి మాటలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్టు ఉందని, వైసిపి వాళ్ళ పార్టీకి సంబంధించిన వాళ్లే గంజాయి మత్తులో దాడులు చేసుకుంటూ అలజడి సృష్టించి తెలుగుదేశం పార్టీ పైన బురద జల్లడం సబబు కాదన్నారు. గత వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అభివృద్ధిలో ఎంతో నష్టపోయిందని, ఇప్పుడు ఈ రాష్ట్రం వచ్చే మూడేళ్లలో ఒక స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని, ప్రపంచ దేశాలు కూడా ఆంధ్రప్రదేశ్ వైపు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు పోటీపడి పనిచేస్తున్నారన్నారు. ఈ పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక పార్లమెంట్ సమావేశాలను అసెంబ్లీలో నారా చంద్రబాబునాయుడు విడుదల చేసే శ్వేత పత్రంలో తన యొక్క కుట్ర కోణం బయటపడుతుందని తప్పించుకునే దానికోసం డైవర్ట్ పాలిటిక్స్ లో భాగంగా ఢిల్లీలో నేను ధర్నా చేస్తానని తెలపడం చూస్తే విడ్డూరంగా ఉందన్నారు. అయ్యా జగన్ మోహన్ రెడ్డి ఇంకా నీ ఆటలు ఇక సాగవు... ప్రజలు ఛీ కొట్టి ప్రతిపక్ష హోదా లేకుండా నిన్ను ఇంటికి పంపించారని, ఒకసారి గుర్తుపెట్టుకో ఇక మా నాయకుడు చంద్రబాబు నాయుడు మీద అవాకులు చవాకులు పేలితే పులివెందులలో నువ్వు ఎమ్మెల్యేగా కూడా రాబోయే ఎన్నికలలో గెలవలేవని ఎద్దేవా చేశారు.

డిగ్రీ ఫలితాలలో

శ్రీవాణి, పద్మావతి విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - పలమనేరు : జనవరి2024వ సంవత్సరంలో ఎస్ వి యూనివర్సిటీ నిర్వహించిన డిగ్రీ థర్డ్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో యూనివర్సిటీ స్థాయిలో మార్కుల సాధించారని కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో బిఎస్సి, ఎం ఈ సి గ్రూపు నందు దీపిక 92శాతం , బిఎస్సి బి జడ్ సి గ్రూప్ నందు మౌనిక 94శాతం , బికాం సి ఎ గ్రూపు నందు రూప 94శాతం , మాధవి 94శాతం, గౌతమి 93శాతం ,సుప్రీత 93%, వీరు యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించారు. అదేవిధంగా కళాశాలలో మొత్తం 55 మంది డిస్టెన్షన్లు, 36 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రిన్సిపల్ సిపి శ్రీవాణి తెలిపారు. ఈ విజయం సాధించిన విద్యార్థులను , అధ్యాపక బృందం ను ప్రిన్సిపాల్ అభినందించారు.

హిందాల్కో కంపెనీ అవసరమైన భూమిని పరిశీలించిన జేసి

విశాలాంధ్ర - కుప్పం: కుప్పం మండలం ఏ కార్ల పల్లి వద్ద ఇదివరకే ఉన్న హిందాల్కో కంపెనీ వారికి అదనంగా అవసరమైన 16 ఎకరాల భూసేకరణ నిమిత్తం సోమవారం సాయంత్రం కుప్పం తహసిల్దార్ కార్యాలయంలోజిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు రైతులతో సమావేశమై చర్చించారు. కుప్పంలో వున్న హిందాల్కో కంపెనీ వారికి అదనంగా అవసరమైన భూమి ని కేటాయించడంలో భాగంగా రైతుల అభిప్రాయాలను తీసుకొని మరలా మరో మారు సమావేశం అవుదామని తెలిపారు. ఈ సమావేశంలో కుప్పం ఆర్డీవో శ్రీనివాసులు తహసిల్దార్ హరికుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

లోయలోకి దూసుకెళ్లిన లారీ: డ్రైవర్ మృతి

విశాలాంధ్ర -చిన్నగొట్టిగల్లు: చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట ఘాట్ రోడ్ లో సోమవారం ఉదయం సున్నపు రాళ్లు లారీ లోయలో పడిన ఘటనలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా, క్లీనర్ గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతుండంతో నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు, అధికారులను కోరుకున్నారు.

గిరిజనులపై అటవీ అధికారుల దౌర్జన్యం

విశాలాంధ్ర -బాలాయపల్లి : తమకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో సాగును చేయనివ్వకుండా అటవీ అధికారులు అడ్డుకుంటున్నారు అంటూ మండలంలోని పెరిమిడి గ్రామానికి చెందిన 20 కుటుంబాల గిరిజనులకు తహసీల్దార్ కె పుల్లారావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005 సం వత్సరంలో 20 కుటుంబాలకు సర్వేనంబరు 522-11, 522-12, 523-6 లలో 0.97 సెంట్లు చొప్పున సిజెఎఫ్ఎస్ పట్టాలు మంజూరు చేసిందన్నారు.భూములు సాగుకు మూడు బోరులు మంజూరు చేశారని అన్నారు. గ్రామమంలోని కొందరు భూస్వాములు తమ భూములను ఆక్రమించుకుంటూ ఉన్నారన్నారు. తాము అడ్డుకుని సాగుకు ప్రయత్నిస్తే అటవిశాఖాదికారులను పంపి సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నతాధికారులు స్పందించి తామకు ఇచ్చిన భూములను సాగుచేసుకునేలా ఆటవిశాఖాదికారుల అడ్డంకులు తొలగించాలని కోరుతున్నారు.

నారా భువనేశ్వరి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర-కుప్పం: నారా భువనేశ్వరి కుప్పం పర్యటన నేడు ప్రారంభం కానున్నట్టు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. కుప్పం లో 23, నుండి 26వరకు నాలుగు రోజులు పాటు సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటించానున్నరన్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఓపెనింగ్ చేయనున్నారని, పలు గ్రామాల్లో మహిళలతో ముఖాముఖి కార్యక్రమాలో పాల్గొనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు మునుపు హామీఇచ్చిన విదంగా అత్యధిక మెజారిటీ వచ్చిన గ్రామాలను దత్తత తీసుకుంటామని చెప్పారని, రెండు గ్రామాల్లో మా తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చిందని, అత్యధిక మెజారిటీ వచ్చిన కంచిబంధర్లపల్లి, పైపాళ్యం గ్రామాలను నారా భువనేశ్వరి దత్తత తీసుకోబోతున్నారన్నారు. నారా భువనేశ్వరి పర్యాటనా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను, నియోజకవర్గ ప్రజలను కోరుకుంటున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.

ఘనంగా శిక్షా సప్తాహ్

విశాలాంధ్ర-కార్వేటినగరం :డీ.ఎం.పురం ఉన్నత పాఠశాలలో సోమవారం శిక్షా సప్తాహ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.హెచ్.ఎం కేశవులు మరియు పేరెంట్స్ విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్,సోషియల్,గణిత బోధనాభ్యాసన సామాగ్రి సృజనాత్మకతకు ముగ్ధులయ్యారు.సోమవారం జూలై 22న గణిత స్తిరాంకం పై(జా) అప్రాక్సిమేషన్ డే సందర్భంగా వినూత్న ప్రదర్శనలు చేసారు.ప్రపంచ ప్రఖ్యాత గణిత కరణీయ సంఖ్య పై (జా) చారిత్రక విశిష్టతను హెచ్.ఎం కేశవులు విద్యార్థులకు తెలియజేశారు.వృత్త పరిధికి,వ్యాసానికి గలనిష్పత్తిని పై(జా) గణిత స్థిరాంకంగా 22/7 సుమారు విలువగా ఈ తేది, నెల నిష్పత్తి సరిపోలడం చేత ఈరోజు పై అప్రాక్సీమాషన్ డే జరుపుకుంటున్నట్లు గణిత ఉపాధ్యాయులు వెంకటరమణయ్య వివరించారు. విద్యార్థినులు తమ ఎకరూపదుస్తులలోని శాల్ తో వృత్త, పై(జా) మరియు సి /డీ ,22/7 ఆకారాలను అందంగా ప్రదర్శించారు.కార్యక్రమం లో ఉపాధ్యాయులు సరస్వతి,హరిత,చిన్నయ్య చెట్టి,డెల్లిబాబు,వెంకటరమణయ్య,రంజిత్ కుమార్,తిరుమల రాజు,ఆశ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ లేఔట్ల పై చర్యలు తీసుకుంటాం

: పీకేఎం ఉడా వైస్ ఛైర్మన్ బాబర్

విశాలాంధ్ర-పెద్దపంజాణి : ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా లేఔట్లు వేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పీకేఎం వైస్ ఛైర్మన్ బాబర్ అన్నారు. సోమవారం ఆయన తన సిబ్బందితో పలు లేఔట్లను పరిశీలిస్తూ మండలంలోని కోగిలేరు పంచాయతీ పరిధిలో నూతనంగా వేస్తున్న లేఔట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా లే అవుట్ యాజమాన్యంకు కూడా పంచాయతీ స్థాయిలోనూ, పీకేఎం ఉడా నుండి లేఔట్ కు తప్పక అనుమతి తీసుకోవాలని సూచించామని, వారు త్వరలోనే ఉడా నుండి అనుమతి తీసుకుంటామని తెలిపారని చెప్పారు. ఈ సందర్భంగా పీకేఎం ఉడా వైస్ ఛైర్మన్ బాబర్ మాట్లాడుతూ అక్రమ లేఔట్లను ఎవరూ ఏర్పాటు చేయరాదని, అలా చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీకేఎం ఉడా అనుమతి పొందే వరకు లేఔట్ లలో ఎవరు ఇళ్ల స్థలాలను కొనుగోలు చేయరాదని సూచించారు. లేఅవుట్ యాజమాన్యం అనుమతి తీసుకోకుండా ఇళ్ల స్థలాలకు సంబంధించి క్రయ, విక్రయాలు చేయరాదని అలా చేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ సిబ్బంది, పికేఎం ఉడా సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - దొరవారి సత్రం : దొరవారి సత్రం మండల పరిధిలోని నెలబల్లి గ్రామ సచివాలయ అవరణంలో 100మొక్కలను నాటారు.నెలబల్లి గ్రామ మాజీ సర్పంచ్, మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొను జక్కరయ్య సచివాలయం,రైతు బరోసా కేంద్రం తదితర గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కాలి స్థలంలోచెట్లు నాటి మరోసారి అధికారులు చేత ప్రజల చేత శబాష్ అనిపించు కున్నారు. తన స్వంత ఖర్చులతో మొక్కలు బ్రతికే వరకు ఆ చెట్లకు కావలసిన నీరు,ఎరువులు వేస్తామన్నారు.ఇతను గతంలో కూడా నెలబల్లి పంచాయతీ పరిధి కాళీ స్థలాలలో మొక్కలు నాటిన ఘనత వుంది.ఇలా ప్రతి పంచాయతీలలో కాళీ ప్రదేశాలలో ప్రతి ఒక్కరూమొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పలువురు పలువురు అంటున్నారు.

అప్పలాయగుంట వైభవంగా పుష్పయాగం

విశాలాంధ్ర -తిరుపతి: ఆలయంలో జూన్ 17 నుండి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. నిత్యకైంకర్యాల్లో గానీ, బ్రహ్మోత్సవాల్లో గానీ, అర్చక పరిచారకుల వల్ల, అధికారుల వల్ల, భక్తుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటిని నివత్తి చేసుకునేందుకు పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఇందులో భాగంగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారికి స్నపనతిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. ముందుగా పుష్పయాగం కోసం వినియోగించే పుష్పాలను ఆలయంలో మూలమూర్తి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత ఆలయ ప్రదక్షిణగా వెళ్లి మాడ వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై సర్వభూపాల వాహనంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారిని కొలువుతీర్చారు.మధ్యాహ్నం 2.40 నుండి సాయంత్రం 5 గంటల వరకు అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. తులసి, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు వంటి 18 రకాల పుష్పాలు, ఆరు రకాల పత్రాలతో పుష్పయాగం నిర్వహించారు. ఆద్యంతం శోభాయమానంగా సాగిన ఈ పుష్పయాగ మహోత్సవాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. ఆ తరువాత వీధి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణభట్టార్ సూర్యకుమార్ ఆచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఇతర ఆధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : సమస్యలపై వచ్చిన అన్ని ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను, వినతులను స్వీకరించారు. ముఖ్యమైన ఫిర్యాదుల్లో శివజ్యోతి నగర్‌లో తెలుగుగంగ నీరు సరిగా రావడం లేదని, వరదరాజ నగర్‌లో బోర్ మరమ్మతులు చేయాలని, అక్కారంపల్లెలోని తమ ఇంటి ప్రక్కన గేదెలు మేపడం వలన అపరిశుభ్రత, దోమలు సమస్య వుందని, నెహ్రూ వీధిలో నిర్వహిస్తున్న కెమికల్స్ షాపు వలన అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం వుండడం వలన ఆ షాపును తొలగించాలని, గోకులం అపార్ట్‌మెంట్ ప్రక్కన గల రిజిస్ట్రేషన్ కాలనీలో ప్రధాన రోడ్డుపైన, పార్క్ లో చెత్త వేస్తున్నారని, అక్కడ లైట్లు, సిసి రోడ్లు వేయించాలని, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలనే ఫిర్యాదులపై అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అడిషనల్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, సెక్రటరీ రాధిక, మేనేజర్ చిట్టిబాబు, డిఈలు, సూపర్డెంట్లు, ఆర్ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణంలోని విజ్ఞానగిరిపై వెలసిన శ్రీవల్లీ,దేవసేన సమేత కుమారస్వామి ఆలయంలో ఈ నెల 24 నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధిలో సోమవారం ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ వీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ... ఈ నెల 24న అంకురార్పణ, 25న ధ్వజారోహణం, 26న రెండవ తిరునాళ్లు, 27న 3వ తిరునాళ్లు, 28న నాలుగవ తిరునాళ్లు (భరణి ఉత్సవం), 29న ఆడికృత్తిక, 30న రథోత్సవం, తెప్పోత్సవం, 31న కళ్యాణోత్సవం, వచ్చే నెల 1న పార్వేట ఉత్సవం, 2న ధ్వజావరోహణం, 3న పల్లకీ సేవ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాల్లో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ వీఎస్ఎన్ మూర్తి కోరారు. ఈ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, తనిఖీదారు సుదర్శన్, సూపరింటెండెంటు నాగభూషణ్ యాదవ్, అనుబంధ ఆలయాల ఇంఛార్జి లక్ష్మయ్య, ఆలయ వేద పండితులు, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో స్వర్ణాంధ్ర భారతి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణం మాలవ్య నగర్‌లో ఉన్నటువంటి శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు 35 మంది విద్యార్థులకు గాను 11 మంది విద్యార్థులు దేశవ్యాప్తంగా జరిగినటువంటి సైన్స్ ఒలంపియాడ్ అకాడమీ వారి ఐ.ఈ.ఓ మొదటి దశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నవ కోటి నాయుడు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు దేశ వ్యాప్తంగా నిర్వహించిన సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం అభినందనీయం అన్నారు. అనంతరం విద్యార్థులను పోటీ పరీక్షల్లో ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సునీల్ రాజ్, హరికృష్ణ, సింధు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పేటలో ఆటో స్టాండ్ ప్రారంభం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో వినాయక గుడిసెంటరు వద్ద ఆటో స్టాండ్ ను సోమవారము సిఐటియుకు అనుబంధంగా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘ అధ్యక్షుడు సుబ్బారావు సిఐటి యు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో రిక్షా కార్మికులు తప్పనిసరిగా యూనిఫామ్ బ్యాడ్జి ఉండాలని, మత్తు పదార్థాలు సేవించకూడదని తన కుటుంబాన్ని ఇతర ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదని తెలియజేశారు. తిరుపతి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కామ్రేడ్ ఎన్ బి మాట్లాడుతూ కార్మికులు కలిసికట్టుగా ఉండాలని అలాగే సిఐటియు చేసే కార్మిక పోరాటాలలో ఆటోరిక్షా కార్మికుల సంఘీభావం ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ కే సాంబశివయ్య చంద్ర శేఖర్, సుధాకర్, రియాజ్, కరీం, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా పి.బాలజి, కార్యదర్శిగా యస్కే ఫయాజ్, ట్రెజరర్ యస్.మణి, ఉపాధ్యక్షుడుగా యస్ హరి, కార్యదర్శిగా పి.రఘును ఎన్నుకున్నారు.

రాస్ ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలంలోని రాజుల కండ్రిగ గ్రామం రాష్ట్రీయ సేవా సమితి, రాస్ మహిళా భారతి ప్రోగ్రామ్, పాపా నాయుడుపేట శాఖ, నవజీవన్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రాజెక్టు ఆఫీసర్ సి.బాలాజీ రెడ్డి మాట్లాడుతూ రాస్ జరిగే కార్యక్రమాలు అయినా కుటుంబ సలహా కేంద్రము రైతులకు, రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు గురించి, చేతివృత్తుల కార్యక్రమాలు, చిన్నపిల్లలకు ఉపయోగపడే కార్యక్రమాలు, వయోవృద్ధ ఆశ్రమాలు, వాటిని నిర్వహిస్తూ సమాజంలో ఆర్థికసాధికారత సాధించడానికి మహిళా సంఘాల కార్యక్రమాన్ని గత 35 సంవత్సరాలుగా రాస్ సంస్థ నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి అవసరమైన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈరోజు ముఖ్యంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నదని, ఇందులో శుక్ల పరీక్ష, కంటి నుండి నీరు కారడం, కంటి దురద అవసరమైన వారికి మందులు, కంటికి శాస్త్ర చికిత్స ఉచితంగా చేయడం జరుగుతుందని తెలియజేశారు. నవజీవన్ కంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణులు డాక్టర్ ఇందిరా మాట్లాడుతూ ప్రస్తుతం కంటి చూపు కోల్పోవడం చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అధికంగా ఉందని, దీనికి కారణం మొబైల్లో, కంప్యూటర్లు, టీవీలు వాటిని కంటిన్యూగా వినియోగించడం వల్ల కంటి చూపు మందగిస్తుందని తెలియజేశారు. కంటి చూపును పెంచుకోవడానికి ఆకుకూరలు, పాలు, కోడిగుడ్లు క్యారెట్ , బీట్రూట్, చేపలు వంటి పదార్థాలు తీసుకుంటే" ఏ "విటమిన్ లభిస్తుందని దీనివల్ల కంటి చూపు మెరుగవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 135 మంది పరీక్షలు చేయించుకోగా అందులో 34 మంది శాస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. వీరికి ఉచిత ఆపరేషన్ నిర్వహించి మరుసటి రోజు వారి గ్రామం నందు వదలడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ పొదుపు సంఘాల సభ్యులు, రాస్ క్లస్టర్ లీడర్లు నాగమణి, సరస్వతి, లక్ష్మి, జయ,ఫీల్డ్ అధికారి ఓ టి వెంకట్ కుమార్, నిర్వహణ సమాచార వ్యవస్థ శ్రీ ముని పార్థసారథి, అని మేటర్ పి.సుమలత, ఆఫీసర్ అసిస్టెంట్ తిరుపాలు, నవజీవన్ కంటి ఆసుపత్రి డాక్టర్ ఇందిరా వారి బృందం పాల్గొన్నారు.

వెంకన్న సన్నిధిలో మొక్కులు తీర్చుకున్న కాసరం రమేష్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బొజ్జల కుటుంబ వీరాభి మాని, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ సోమవారం తిరుమలకు కాలినడకన వెళ్లి వెంకటేశ్వరస్వామి సన్నిధిలో మొక్కులు తీర్చుకున్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గత వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తీసుకుపోయి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్న తరుణంలో ఆయనపై వైయస్ జగన్మోహన్ రెడ్డి కక్ష కట్టి... "స్కిల్ డెవలప్మెంట్ స్కాం"లో అవినీతి జరిగిందని 2023 సెప్టెంబర్ 9వ తేదీన అరెస్టు చేయించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంలో శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద శాంతియుత వాతావరణంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కాసరం రమేష్ నిరసన చేశారు. ఇందుకు కాసరం రమేష్‌తో పాటు 8 మందిపై శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. 13 రోజుల తర్వాత అత్యున్నత న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఇందులో భాగంగా ఆ దినం అక్రమ కేసులు బనాయించిన వైసీపీ ప్రభుత్వం గద్దె దిగాలని... బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి శాసనసభ్యులుగా విజయం సాధించాలని.. కాసరం రమేష్ నాడు కలియుగ వెంకటేశ్వర స్వామిని మొక్కుకున్నారు. తన కోరిక నెరవేరవడంతో కుటుంబ సభ్యులతో కలసి శ్రీవారిని దర్శించుకుని... తల నీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

కరాటేలో సత్తా చాటిన శ్రీకాళహస్తి విద్యార్థులు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: హైదరాబాదులోని కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో ఆదివారం జరిగిన ఫస్ట్ ఇంటర్నేషనల్ షోబెలెడు షిడో కన్ కరాటే పోటీల్లో శ్రీకాళహస్తి కి చెందిన పలువురు విద్యార్థులు సత్తా చాటారు. కరాటే మాస్టర్ సంపత్ కుమార్ నేతృత్వంలో కరాటే పోటీల్లో తలపడ్డ విద్యార్థులు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచి బహుమతులు, ప్రశంసా పత్రాలు పొందారు. కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల్లో పి.జశ్వంత్ యాదవ్, పి.నిఖిత, సి.కిరణ్ కుమార్, క్రాంతి కుమార్, జ్యోతీశ్వర్, అక్షయ, దీక్షిత, శ్రీశాంత్, మాధుర్యశ్రీ, చాతుర్యశ్రీలు ఉన్నారు.

మదర్ థెరిసా విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని మదర్ థెరిసా విద్యార్థులు డిగ్రీ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. బీఎస్సీలో రోహిణి 90.5, అశ్విని 90.43, సమీరా 90.38, బీసీఏ లో కావ్యశ్రీ 9.29, మైత్రి 9.38, చందన 9.09, బీకామ్ యందు కుసుమ 9.14, స్నేహ 9.13, మైత్రి 9.09, బిబిఏ నందు లోకేష్ రెడ్డి 9.09, మహీన్ 9.19 వీరితో పాటు 230 మంది డిస్టెంక్షన్, ప్రథమ శ్రేణిలో 120 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మధుసూధనారావు తెలిపారు. యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ సునీల్, కరెస్పాండెంట్ రవీంద్రబాబు అడ్వైజర్ రాజేంద్ర రెడ్డి అభినందనలు తెలిపారు.

టిప్పర్ ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణంలో ట్రిప్పర్ ఢీకొని వివాహిత మహిళ కె.ఉమా(31) మృతి చెందింది. ఈ ప్రమాద సంఘటన సోమవారం మధ్యాహ్నం సంభవించింది. వివరాలు ఇలా పట్టణంలోని ఉలవ చేను కాలనీలో ప్రేమ్నాథ్ కుటుంబం నివసిస్తోంది. ఈ నేపథ్యంలో పట్టణంలో పనులు ముగించుకొని భర్త ప్రేమ్నాద్ భార్య ఉమాతో కలిసి స్కూటీ ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ వద్ద వెనుక వైపు నుంచి వచ్చిన ట్రిప్పరు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో స్కూటీ వాహనం కింద పడడంతో వాహనం వెనుక కూర్చున్న ఉమ తీవ్రంగా గాయాలు పాలై రక్తస్రావం జరిగింది. ఈ నేపథ్యంలో గాయపడిన ఉమను సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స ప్రారంభించిన ఫలితం లేకపోయింది. ఉమ మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మృతి చెందిన ఉమా భర్త ప్రేమ నాథ్ తమిళనాడు ప్రభుత్వ రవాణా బస్సులో కండక్టర్గా పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నట్టు బంధువులు తెలిపారు. కాగా దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు స్థానిక ఎస్సై వీరాంజనేయులు చెప్పారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ను స్వాధీనం చేసుకొని డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు.

విద్యార్థిని ఆధార్ సమస్య పరిష్కరించిన జెడ్పీటీసీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎస్టీ విద్యార్థిని ఆధార్ సమస్యను జెడ్పీటీసీ డాక్టర్ కావేరి తిరుమలయ్య పరిష్కరించారు. శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఎస్టీ విద్యార్థినికి నెలకొన్న ఆధార్ సమస్యను జెడ్పీటీసీ తిరుమలయ్య పరిష్కారం చేశారు. ఏర్పేడు మండలం, కందాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి కృష్ణ వేణి గత నాలుగు సంవత్సరాలుగా సాంకేతిక కారణాలు వలన ఆధార్ పొందలేకపోయింది. దీనివల్ల ఎలాంటి స్కాలర్షిప్ రాలేదు. ఆధార్ లేని కారణంగా ఇప్పటికీ 70,000 రూపాయలు స్కూల్ లో పెండింగ్ లో వుంది. ఈ విషయాన్ని స్కూల్ సిబ్బంది ద్వారా తెలుసుకున్న ఏర్పేడు జెడ్పీటీసీ సమస్యను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఎమ్మెల్యే ఆదేశాలతో గత నెల రోజులుగా పాపానాయుడుపేట ఆధార్ కేంద్ర డిజిటల్ అసిస్టెంట్ ఎస్.దేవనీ, తిరుపతి కలెక్టరేట్ లోని ఆధార్ సేవా సిబ్బందిని, హైదరాబాద్ లోని యుఐడిఏఐ రీజనల్ ఆఫీస్ ను పదేపదే సంప్రదించి ఆధార్ కార్డు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. పాఠశాల తరపున స్కూల్ అసిస్టెంట్ జి.చంద్రశేఖర్ దీనిని బాధ్యత తీసుకొని మా బిడ్డకి సహాయం చేసినందుకు, సమస్య పరిష్కారంకు కృషి చేసిన జెడ్పిటిసి డాక్టర్ కావేరి తిరుమలయ్యకు, అందరికీ విద్యార్థిని తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలుపుతూ, ముఖ్యంగా ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

ఏడు ఎర్రచందనం దుంగలతో పాటు 2 మోటారు సైకిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర-తిరుపతి: రాజంపేట పరిధిలోని కావలిపల్లి రాయవరం సెక్షన్ వద్ద మామిడి తోటలో 7ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాలతో, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచన మేరకు ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి కి చెందిన ఆర్ఎస్ఐ కె.సురేష్ బాబుకు చెందిన టీమ్ ఆదివారం రాత్రి నుంచి అన్నమయ్య జిల్లా రాజంపేట సమీపంలోని సానిపాయ రేంజ్ లోని రాయవరం నుంచి ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళ్లారు. సోమవారం తెల్లవారు జామున రెడ్డివారిపల్లి మాచిరెడ్డిగారి పల్లి రోడ్డుకు తూర్పు వైపున ఉన్న మామిడి తోట వద్దకు చేరుకున్నారు. అక్కడ మూడు మోటారు సైకిళ్లపై కొందరు వ్యక్తులు కూర్చుని ఉన్నారు. వారిని చుట్టుముట్టగా, ఒక వ్యక్తి ఒక మోటారు సైకిల్ లో పారిపోయాడు. మిగిలిన ముగ్గురుని పట్టుకుని విచారించి, సమీపంలో ఎర్రచందనం దుంగలు కల డంప్ ను కనుగొన్నారు. అక్కడ ఏడు ఎర్రచందనం దుంగలు ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో అన్నమయ్య జిల్లా జిల్లేళ్లమంద పంచాయితీకి చెందిన జి.సురేష్ (34), జి అశోక్ (28), మాచిరెడ్డిపల్లికి చెందిన పందిపాటి తిరుమలయ్య ఉన్నారు. వీరిని అరెస్టు చేసి, తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో అటవీ శాఖకు చెందిన సిబ్బంది కూడా పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కొనసాగించాలి

విశాలాంధ్ర-తిరుపతి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ తిరుపతి ముఖ్య సమావేశం జీవస్కే భవన్ నందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని 2012లో అప్పటి ప్రభుత్వం ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకాన్ని గత ప్రభుత్వ జగన్మోహన్ రెడ్డి రద్దు చేయడం వలన 10 లక్షల మంది విద్యార్థులు నష్టపోయారన్నారు ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు ఈ సంవత్సరం మధ్యాహ్న భోజన పథకం లేకపోవడం వలన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పడిపోయిందని ముఖ్యంగా అమ్మాయిలు డ్రాపౌట్స్ గా మిగిలిపోయారన్నారు. తక్షణమే యువగలం పాదయాత్రలో నారా లోకేష్ మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి కొనసాగిస్తామని చెప్పి న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే ప్రభుత్వ విద్యా రంగం నాశనం అయ్యి మరింతగా ఇంటర్ విద్య కార్పొరేట్ మయం కావడానికి ప్రభుత్వమే కారణమవుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్ కుమార్ ప్రవీణ్ కుమార్, జిల్లా సమితి సభ్యులు వినయ్, ఓం రాజ్, సూర్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: మండలంలోని కమల్లయ్యగారి పల్లి పంచాయతీ యనమలవారి పల్లిలో పింక్ బస్సు ద్వారా గ్రామ ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది. తిరుపతి స్విమ్స్ ఆస్పత్రి నుంచి వచ్చిన ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులతో ముఖ్యం గా మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, పొగత్రాగుట, మద్యం సేవిస్తున్న పురుషులకు వచ్చేటువంటి క్యాన్సర్ లక్షణాలపై పరీక్షలు చేశారు. పంచాయతీలో మొత్తం 40 మందికి పైగా పరీక్షలు చేసుకొన్నారని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ బివై. క్రిష్ణ చైతన్య, డాక్టర్ జె.సుమంత్, సూపర్ వైజర్ జి.మునిలక్ష్మి, సచివాలయం సిబ్బంది, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో పిజి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన విసి

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని పీజీ ఎంఏ, ఎం కామ్, ఎంఎస్సి విద్యార్థులకు రెండవ సెమిస్టర్ పరీక్షలు సోమ వారం నుంచి ప్రారంభమయ్యాయి. సైన్స్ కళాశాలలోని ప్రిన్సిపల్ భవనం పైన ఉన్నటువంటి పరీక్ష కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రకాశం భవనంలోని పరీక్ష కేంద్రాన్ని కూడా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా తరగతులు హాజరై, శ్రద్ధగా పాఠాలు విని, సబ్జెక్టుపై పరిజ్ఞానాన్ని పెంచుకొని పరీక్షలు అర్థవంతంగా, సమర్థవంతంగా ప్రశాంత వాతావరణంలో రాయాలని సూచించారు. పరీక్షల్లో ఎటువంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకుండా చూడాలని ఇన్విజిలేటర్లను, పరీక్షా కేంద్రం కోఆర్డినేటర్లను, ప్రిన్సిపాల్ లకు సూచించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, పరీక్ష కేంద్రంలో సరైన వెలుతురు, ఉండేటట్లు చూసుకోవాలని కళాశాల అధ్యక్షులకు ఆదేశించారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు పాల్పడిన పరీక్ష కేంద్రంలోకి చరవాణి, ఎలక్ట్రానిక్ డివైసులను తీసుకువచ్చినా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో వీసీ వెంట పరీక్షలు డీన్ ఆచార్య కిషోర్ ఉన్నారు.

సైకో పోయినా కేసులు పోలేదు

రెడ్డివారి గురవారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సైకో వైసిపి ప్రభుత్వం పోయినా వారు అక్రమంగా పెట్టిన కేసులు పోలేదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలో 2021 సంవత్సరం దుగ్గ పేరిలో ప్రెస్ మీట్ పెట్టి వైసీపీ ప్రభుత్వ తప్పులు ఎత్తి చూపినందుకు వైసిపి జగన్మోహన్ రెడ్డి సైకో ప్రభుత్వంలో మధుసూదన్ రెడ్డి మండలంలో అనధికారికంగా అధికారాన్ని చలాయించిన కిషోర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులపై అప్పటి సీఐ శ్రీ హరి అక్రమ కేసు నమోదు చేయడం దానికి సంబంధించిన మొదటి వాయిదాకి శ్రీకాళహస్తి కోర్టుకు రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డితోపాటు పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు. రెడ్డివారి గురవారెడ్డితోపాటు కే.శివశంకర్ రెడ్డి, మల్లికార్జున్ నాయుడు తదితరులకు అనుకూలంగా న్యాయవాదులు జై.సారథి కోర్టులో వాదించారు. నాయకుల వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సూర్యనారాయణ, దొర్రై రాజు రెడ్డి, న్యాయవాది, కమల్ తదితరులు ఉన్నారు. సైకో పరిపాలనలో పెట్టిన కేసులు సైకో పోయిన కేసులు వదల లేదని టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

పార్లమెంటులో తనవాణిని వినిపించిన చిత్తూరు ఎంపీ

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించాలని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు పార్లమెంట్లో కేంద్రానికి విన్నవించారు. సోమవారం పార్లమెంట్ సమావేశాల్లో చిత్తూరు ఎంపీ తన వాణిని వినిపించారు. పార్లమెంట్ సమావేశంలో ప్రారంభం రోజున చిత్తూరు ఎంపీ రాష్ట్ర అభివృద్ధిపై అనేక అంశాలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణంలో, కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విన్నపాన్ని మన్నించాలనీ లోక్ సభలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లోక్ సభలో ప్రథమంగా జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా ప్రశ్న నెంబర్ మూడుకు సంబంధించి, ప్రథమంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కు మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ తన వాణిని వినిపించారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఏపీని అన్ని రకాల ఆదుకోవాల్సిన బాధ్యత ఎన్డీఏ సర్కార్ పై ఉందని విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే తమ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీని ఆదుకోవాలని కోరుతూ కేంద్రానికి విజ్ఞప్తి చేసి ఉన్నారని.. ఈ సందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడంతోపాటు, ప్రజా సంక్షేమం కోరి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కూడా ఆంధ్రప్రదేశ్ కు వర్తింపజేయాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును, ఏపీ రాజధాని అమరావతిని నిర్లక్ష్యం చేసిందని వీటిని పునః ర్నిర్మించడం కోసం బడ్జెట్లో నిధులను కేటాయించాలని విన్నవించారు.గత వైకాపా సర్కార్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకుందని ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని నవ్యాంధ్ర నిర్మాణానికి సహకరించాలని చిత్తూరు ఎంపీ విజ్ఞప్తి చేశారు.

సేంద్రియ వ్యవసాయంతో మోడల్ న్యూట్రీ గార్డెన్

విశాలాంధ్ర-బాలాయపల్లి: స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణంలో సోమవారం సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో మోడల్ న్యూట్రీ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు సేంద్రియ సిబ్బంది, వెలుగు, ఉపాధిహామీ పథకం ఏపిఏ, ఏపీఎంలు విత్తనాలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ పద్ధత లలో పెంచిన పండ్ల మొక్కలకు వచ్చిన పండ్లను, ఆకుకూరలు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మృత్యుంజయరావు, ఇన్చార్జి ఏపియం శ్రీనివాసులు, హెడి సిసి మమత, సీసీ వెంకటరమణ, వివోఏలు మమత, హారిక, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

రమేష్ రెడ్డి చే పశుగ్రాస విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - చిత్తూరు: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) రైతులకు పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు సోమవారం స్థానిక పశువైద్య కేంద్రం వద్ద పశుగ్రాస విత్తనాలు అయిన జొన్న మొక్కజొన్న లను రైతులకు అందించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పాడి పరిశ్రమపై ఆధారపడి జీవించే రైతుల కోసం ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు వాటన్నిటిని సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలన్నారు ప్రభుత్వ మందిస్తున్న రాయితీపై పశుగ్రాస విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు మండలానికి 8500 కిలోల మొక్కజొన్న 5200 కిలోల జొన్నను మంజూరు చేసిందని రైతు సేవా పశువైద్య కేంద్రాల్లో లభిస్తాయన్నారు రాయితీపై మొక్కజొన్న కిలో రూ 17లు జొన్న రూ 23లు గా ప్రభుత్వం నిర్ణయించిందని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి పవన్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి శ్రీధర్ రాజు బోయకొండ సుబ్బు పవన్ భాస్కర్ రెడ్డి విజయ్ కుమార్ కృష్ణారెడ్డి రమేష్ రైతులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనం నడిపితే వాహన యజమానులపై కేసు

– డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 19 మందికి జరిమానా

– ఎస్పి ఎల్.సుబ్బరాయుడు

విశాలాంధ్ర - తిరుపతి: ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులను కోర్టులో హాజరు పరుస్తున్నామని తెలియపరచి నారు, ఒకవేళ ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ సార్లు మద్యం సేవించి వాహనం నడిపితే వారికి జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పీ హెచ్చరించినారు.తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 19 మంది ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి రూ. 10 వేలు చొప్పున మొత్తం 19 మందికి రూ. 1.90 లక్షలు జరిమానా ఇందులో అధిక మొత్తంలో మద్యం సేవించిన ఒక ఆటో డ్రైవర్‌కి 3 రోజులు జైలు శిక్ష మరియు మరొక ఆటో డ్రైవర్ కు 2 రోజులు జైలు శిక్షగా తీర్పు చెప్పినారు. అదేవిధంగా జైలు శిక్ష పడిన వ్యక్తుల యొక్క లైసెన్స్ లు కూడా సస్పెండ్ చేయడానికి కార్యాలయానికి సిఫారసు చేయడం జరుగుతుందని తెలియ పరచినారు. తిరుపతి పట్టణంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి రోజు వెహికల్ చెకింగ్, మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. వాహన యజమానులు మైనర్ వ్యక్తికి వాహనం ఇవ్వకూడదని, వాహనం ఇచ్చినచో వారు తెలిసీ తెలియని డ్రైవింగ్ తో వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, దానితో వారికి మరియు ఎదుటి వ్యక్తులకు ప్రమాదం జరగటం వల్ల రెండు కుటుంబాలు నష్ట పోతున్నాయని కావున మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ మైనర్ కు వాహనం ఇచ్చి ఏదైనా ప్రమాదం జరిగిన లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తూ వాహనం తో పట్టుబడిన వాహన యజమాని పై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కావున మైనర్ వ్యక్తులకు వాహనాన్ని ఇచ్చి మరియు మద్యం సేవించి వాహనాలు నడిపి జైలు శిక్షకు గురి కావద్దని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

ఎమ్మెల్యేపై అబాండాలు మోపితే సహించం

-మాజీ ఎంపీపీ జనార్ధన్ రాజు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కొంతమంది నాయకులు విజయం సాధించిన ఎమ్మెల్యే పై అబాండాలు మోపితే సహించమని మాజీ ఎంపీపీ జనార్దన్ రాజు అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కొంతమంది నాయకులకు ప్రోటోకాల్ లేకుండా, తెలియకుండా కొన్ని కార్యాలయాలకు వెళ్లి ఫిర్యాదు చేయడంపై మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కార్యకర్తలు కలిసి చర్చించుకుని కార్యక్రమంలు చేపట్టాలన్నారు. అలా చేయని వారిపై క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మెల్యే డాక్టర్ థామస్ను అత్య ధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజే శారు. ఎమ్మెల్యే ద్వారా మరింత మండల అభివృద్ధి చెందుతుంద న్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రవియాదవ్, బిగల రమేష్,రవికుమార్, దాము, తిరుమలయ్య, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - వెంకటగిరి : విజయవాడ వెలగపూడి సచివాలయం నందు సోమవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, సంక్షేమ శాఖ మంత్రి సవిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కేంద్ర సామాజిక న్యాయశాఖ ఉత్తర్వులకు అనుగుణముగా సంచార జాతుల అభివృద్ధి సంక్షేమ బోర్ ద్వారా సంచార జాతుల వర్గాల వారికి రుణాలు పొందుట కొరకు కుల ధ్రువీకరణ పత్రమును వర్గాల వారికి ఇవ్వవలసిందిగా మరియు మా యొక్క సమస్యలు డిమాండ్స్‌ను తెలియజేస్తూ మంగళవారం తిరుపతి ఎంపీ గురుమూర్తి చీఫ్ సెక్రటరీకి ఇచ్చినటువంటి లెటర్ తో మా యొక్క వినతి పత్రం అందజేసినాము. సంబంధిత అధికారులు మరియు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం చేస్తామని తుపాకుల. వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి, అఖిల భారత సంచారజాతులు అభివృద్ధి మండలి ప్రకటనలో తెలియజేశారు.

జగన్ రెడ్డివి కపట నాటకాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాధితులనే నిందితులను చేసి గవర్నమెంట్ టెర్రరిజానికి పాల్పడి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి చీకటి పాలనను అందించి, అధికారం కోల్పోగానే నీతి కబుర్లు చెబుతున్న జగన్ రెడ్డివి కపట నాటకాలు అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు ఆరోపించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసి విభాగం నాయకులు మాట్లాడుతూ గడచిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజా తీర్పుతో ఉనికి కోల్పోయిన జగన్ అసత్య ప్రచారాలు చేసి, కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని ప్రయత్నించడం అవివేక చర్య అని ఆరోపించారు. జగన్ రెడ్డికి దమ్ముంటే తన బాబాయ్ హత్య కేసు సత్వర పరిష్కారం కోసం ధర్నా చెయ్యాలని డిమాండ్ చేశారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వైసిపికి చెందిన వారిని అంతమొందించడానికి రాజకీయ హత్యలు చేస్తున్నారని ఆరోపిస్తున్న జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే హతుల పేర్లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి పాలనాకాలంలో పాతుకుపోయిన అరాచకపు ఆనవాళ్ళను కూటమి ప్రభుత్వం కూటమి వేళ్ళతో పెకలిస్తున్నది చూసి వైసిపికి చెందిన నరరూపరాక్షసుల వెన్నులో వణుకు పుడుతోందని తెలిపారు. శవరాజకీయాలతో పురుడు పోసుకున్న వైసిపికి నిత్యం దాడులు దౌర్జన్యాలతో పేట్రేగిపోవడం, మనుషుల రక్తం తోనే దాహం తీర్చుకోవడం మామూలు విషయమే అని, అలాగే తాము చేసిన అకృత్యాలను ఇతరులపై నెట్టడం కూడా జగన్ బృందానికి వెన్నతో పెట్టిన విద్య అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకులు చింతగింజల సునీల్, శివ, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, సులేమాన్, షేక్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

మీకోసం-ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

విశాలాంధ్ర-తిరుపతి : జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి 101 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బ రాయుడు జిల్లా నలుమూలల నుండి సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో "మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. 101 ఫిర్యాదులు వచ్చినవి.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు పంపించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడమైంది.వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చును. ఆ ఫిర్యాదులను మీకోసం - ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు జిల్లా ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకట్రావు అదనపు ఎస్పీ పరిపాలన, బిహెచ్ విమల కుమారి అదనపు ఎస్పీ క్రైమ్స్, వెంకటాద్రి డిఎస్పీ ఎస్బి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై కదిలిన జిల్లా యంత్రాంగం

మామిళ్లపాడులో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

ప్రతి గ్రామాల్లో అవగాహన కల్పించండి - నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : కనుమరుగైన ప్రకృతి వ్యవసాయంపై విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో వచ్చిన వరుస కథనాలతో తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారులు స్పందించారు. సూళ్లూరుపేట డివిజన్ పరిధిలోని తడ, సూళ్లూరుపేట,దొరవారి సత్రం మండలంలో ఉన్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో జిల్లా అధికారులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం దొరవారి సత్రం మండల పరిధిలోని మావిళ్ళపాడు గ్రామ ంలో కారికాటి చెంగయ్య పంట పొలం ను ప్రకృతి వ్యవసాయం కొరకు ఎంపిక చేశారు. ఈ పొలంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారులు సందర్శించి మొదటి దశగా ఈ పంట పొలాల్లో కొంత భాగములో నవధాన్య విత్తనాలను వేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రవిశంకర్ రవిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి వారి ద్వారా ప్రకృతి వ్యవసాయం చేయడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో ఉన్న ఐ సి ఆర్పిలు మొక్కుబడిగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో ఐసిఆర్పిలు ప్రకృతి వ్యవసాయాన్ని మీరు చేస్తూనే దశలవారీగా మీకు కేటాయించిన రైతుల ద్వారా ప్రకృతి వ్యవసాయం చేయించాలన్నారు.మెంటర్ మీజూరు వెంకటేశ్వర్లు, డివిజన్ అధికారి షబినా, యూనిట్ ఇన్చార్జిలు మారయ్య, శ్రీనివాసులు,సంజీవ్ రావ్,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో ఇంచార్జి ప్రసాద్‌కు పితృవియోగం

పలువురు ప్రముఖుల ఘన నివాళి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: విశాలాంధ్ర జాతీయ దినపత్రిక ఉమ్మడి చిత్తూరు జిల్లా బ్యూరో ఇంచార్జి,ఏపీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు డా ఎం డి ప్రసాద్ కు పితృవియోగం. అతని తండ్రి రాజారెడ్డి కొద్దిరోజులు గా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తెల్లవారుజామున తిరుపతి రుయా ఆసుపత్రి లో కన్నుమూశారు.అనంతరం మృతదేహాన్ని స్వగ్రామమైన చిత్తూరు పరిధిలో ని కొత్తపల్లి లో అంత్యక్రియలు నిర్వహించారు.పలువురు ప్రముఖులు రాజారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఇందులో భాగంగా విశాలాంధ్ర జనరల్ మేనేజర్ హరినాధ రెడ్డి,మేనేజర్ సుబ్బరాయులు, సీపీఐ నాయకులు రామానాయుడు,తూనేపల్లి జనార్దన్,నాగరాజు, మురళి, విశ్వనాథ,రాధాకృష్ణ,మహేంద్ర,తదితర ప్రముఖులు,అలాగే జీడి నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చందు,అతని తో పాటు పలు పార్టీల రాజకీయ నాయకులు తరలివచ్చారు,అలాగే జర్నలిస్టుల సంఘాల నేతలు, చిత్తూరు,తిరుపతి జిల్లాల పరిధిలో ని విశాలాంధ్ర జర్నలిస్టులు పలువురు పాల్గొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బ్యూరో ఇంచార్జి ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ శాంతాపం తెలిపారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాలో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి సిటి, వడమాలపేట, నగరి, నాగలాపురం, డక్కిలి, ఐరాల,
రామచంద్రాపురం, సదుం, యాదమరి, వరదయ్యపాళెం
బంగారుపాలెం, రొంపిచెర్ల, పూతలపట్టు, శాంతిపురం, గుడుపల్లె

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9490952134